# దేవస్వభావమునందు పాలివారగుట

## Participating in the Divine Nature

**వాక్యభాగము: 2 పేతురు 1:3-11.**

### ఉపోద్ఘాతము

మన ప్రథమ ఆసక్తి వాక్య భాగమును చదువుట కొరకైన సందర్భమునందు ఉండవలెను. 2 పేతురు 1:12-3:6లో గత పాఠములలో అనేక సార్లు చారిత్రక సమాచారము వైపునకు మనము త్రిప్పబడ్డాము. "ఈ గుడారములో నివసించుచుండగా," 2 పేతురు 1:13 పేతురు రెండవ, ఒకవేళ చివరి పత్రిక చదువుటకు వివరణాత్మక విశ్లేషణ తప్పక అవసరమైయున్నది. "మీరిట్టి క్రియలు చేయువారైతే **ఎప్పుడును తొట్రిల్లరు"** 2 పేతురు 1:11, అని దేవుడు మనకు నమ్మిక కలిగించుట వలన, మనము సరియైన చారిత్రక మరియు సాహిత్యపరమైన సందర్భములో చదువ కోరుకొంటాము. గ్రహీతలకు పేతురు ఏమి చెప్పినాడో మనము దానిని వినాలని కోరుకుంటాము. "గనుక మీరు నీతి విరోధుల తప్పు బోధవలన తొలగింపబడి, **మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ** కాచుకొనియుండుడి" 2 పేతురు 3:17. నేడు ప్రపంచమంతట ప్రభువు ప్రజలు దురాశ మరియు లోభత్వము వలన నడిపింపబడు అబద్ధ బోధకులను ఎదుర్కొనుట వలన "దైవ మహిమ"నందు మనము వ్యక్తిగతముగా పాలివారమగుటను గూర్చి మనము దైవజ్ఞానమును పొందామని తప్పని సరిగా తెలిసికొనవలెను. ఈ వాక్య భాగము ప్రతి క్రైస్తవుని యొక్క "ఆత్మ"కు శక్తివంతముగా విశేషమైనది; ఈ వాక్య భాగపు అర్థమును; మనము విశ్వాసించాలని, మరియు మన విశ్వాసమును ప్రసరింపనివ్వాలని దేవుడు కోరుకొన్నాడు. దానిని మనము విశ్వసించామని తప్పనిసరిగా అనుకొనవలెను.

మనము వాస్తవ అర్థమునకు వచ్చి యున్నామని అనుకొనుటకు క్షేమకరమైన మార్గము మన "ఇప్పుడు, ఇక్కడ" (Hermeneutical) పనిని "అప్పుడు, అక్కడ" (exegesis) నియంత్రించుట. "యాకోబు పత్రిక చదువుట," మొదటి భాగము, విషయము 'ఎ'లో "పత్రిక చదివి వ్యాఖ్యానించుటకొరకు బైబిలు సూత్రముల"ను దయచేసి చూడండి. ఈ చారిత్రక మరియు సాహిత్యపరమైన సమాచారమును చదువుట కొరకు క్రిందివ్వబడినది పేతురు ఆలోచనా సరళి యొక్క నిర్మాణము.

2 పేతురు 1:12-15. పేతురు పత్రికలు, అతని మరణానంతరము, "దేవుని ఏర్పరచబడిన వారిని" మంచి కొరకు ప్రభావితము చేయుటకు, అతని చివరి సాహిత్యపరమైన ప్రయత్నము. పేతురు సంబోధించిన సంఘ సభ్యులకు, అతడు బోధించిన వేదాంతములు, నైతికతలు మరియు అభ్యాసములు తెలుసు మరియు వారు వాటిలో బాగా పాతుకుపోయి ఉన్నారు. ఇందుకే, అతడు తరచుగా చేసినట్లు, ఆత్మీయ బయలు పాటులోనికి లోతుగా చొచ్చియున్నాడు, ముఖ్యముగా ఈ పాఠము కొరకైన ఈ లేఖన భాగమునందు.

**1: 16-18.** తండ్రియైన దేవుడు నజరేయుడైన యేసుతో "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను" అని చెప్పటం పేతురు విన్నాడు. దేవుని చిత్తమును నెరవేర్చుటకు క్రీస్తు మానవావతారిగా వచ్చాడు (ఫిలిప్పీ. 2:6-11). దేవుడు ఈ మాట చెప్పిన సమయంలో యేసుక్రీస్తు "ఆదాము మాదిరి శరీర"మందు ముప్పై సంవత్సరముల కన్న ఎక్కువ కాలము జీవించియున్నాడు (రోమా 5:14; 1 కొరింథీ. 15:45-49). క్రైస్తవుల ప్రధాన యాజకుడగుట కొరకు తాను శ్రమపొందిన సంగతుల ద్వారా విధేయత నేర్చుకొనియున్నాడు (హెబ్రీ 5:7-10).

**1: 19-21.** గ్రహీతలపై సాతాను దాడులను గూర్చి ఈ వాక్య భాగము తన ప్రవచనమునకు ముందు పేతురు చివరి విషయమైయున్నది. "పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను, ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను" 2 పేతురు 3:2 గూర్చి వారి మనస్సులను రేపుటకు అతడు రెండు పత్రికలు వ్రాసినాడు. పేతురు అపొస్తలులలో ఒకడైయున్నాడు మరియు పరిశుద్ధ ప్రవక్తలలో చెరబోతున్నాడు. రాబోవు అబద్ధ బోధకులు మరియు అపహాసకులను గూర్చి అతడు ముందుగా చెప్పియున్నాడు. అతడు నాశనము కాబోవు భూగ్రహమును గూర్చి వివరించినాడు మరియు "నీతిమంతుల నివాసమైన క్రొత్త ఆకాశము మరియు క్రొత్త భూమి"ని గూర్చి మాట్లాడినాడు (2 పేతురు 3:13).

క్రైస్తవ విశ్వాసమునకు ముఖ్యవిషయము: "ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి." "క్రీస్తునందున్న" దేవుని ప్రజల కొరకు ప్రవక్తల మాటలు విజయాలను పలికినవి. పేతురు, ఆయన అపొస్తులులలో ఒకడు కాబట్టి అతడు వ్రాసినది, "తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించు వరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది." ఇది క్రైస్తవ విశ్వాసమును గూర్చి మాట్లాడుచున్నది. "జయించుచు, అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి .... **వేకువ చుక్కను** ఇచ్చెదను" ప్రకటన 2:26-28. పరీక్షింపబడుట ద్వారా "సంపూర్ణము చేయబడిన" యోగ్యమైన విశ్వాసముగల క్రైస్తవులు, దేవుని వాక్యము చదువుట ద్వారా ఇప్పుడు దేనియందు విశ్వాసము కలిగియున్నామో దానిని మనము స్వతంత్రించుకొంటాము (1 పేతురు 1:3-7; యాకోబు 2:22).

**2:1-3.** క్రైస్తవులైన బైబిలు బోధకులు "మరి కఠినమైన తీర్పు పొందుదురని" యాకోబు 3:1 యాకోబు హెచ్చరించినాడు. "ఒకడు బోధించిన యెడల దేవోక్తులు బోధించినట్లు బోధింపవలెను" 1 పేతురు 4:11. అలా బోధించుటకు మనము వాక్యమును సరిగా విభజించువానిగా ఉండవలెను.

అదే సమయములో బోధకులు యేసు శిష్యులు అవుటవలన, మనము అజ్ఞానమును బట్టి, మరియు ఆత్మీయ అపరి పక్వతను బట్టి శ్రమ పొందుతాము. మనమింకా చెడునుండి మంచిని విభజించుట నేర్చుకొనుచున్నాము (హెబ్రీ. 5:11-14).

వివిధ వర్గములకు చెందిన అబద్ధ బోధకులను గూర్చి పేతురు మాట్లాడు చున్నాడు. వారు తమను వెంబడించువారిని లోబరచుకొనుటకు నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు. వారి ఆయుధములలో ఒకటి దేవుని వాక్యమునందు వారికి ప్రత్యేక జ్ఞానము ఉన్నదని తమ అనుచరులను ఒప్పించుట. అనేకులు పిలుచునట్లు, "క్రైస్తవ లోకము," "పరిశుద్ధ గురువు," "రెవరెండు (పూజ్యుడు)" మరియు "(మా) బోధకుడు" అను మాయా ఉద్దేశములలో పట్టబడినది. వారి వస్త్ర ధారణను బట్టి, "అగ్రపీఠమును" కోరు వారి మనస్థత్వమును బట్టి వారిని తేలికగా గుర్తింపవచ్చును. వారు ధనము కొరకు దేవుని వాక్యమును కలిపి చెరుపు మత వ్యాపార మందున్నారు (2 కొరింథీ. 2:17). జీవించుటకు వారు తమ చేతులతో పనిచేయ నిష్టపడరు (1 కొరింథీ. 9:6). వారిని వారు పాస్టర్లని, రెవరెండులని పిలుచుకొంటారు కాబట్టి వారు సార్వభౌమాధికారియైన ప్రభువును తిరస్కరిస్తారు. వారి ప్రియమైన ఆయుధము వాక్చాతుర్యముతో బోధించుట (1 కొరింథీ. 2:1-5).

యూదా పత్రిక గ్రహీతలను, ఇంతకు ముందే వడియగట్టిన ప్రజలను గూర్చి, పేతురు వారికి గర్వభంగము కావించాడని మనము ఆలోచించవచ్చును. మనము చేయవలసినదంతా, "మత పరిశుద్ధుడు" అను దృక్పథపు మాయ లేకుండా యేసు, పౌలు, పేతురు మాటలను వినటమే. సార్వభౌమాధికారియైన ప్రభువును తిరస్క రించుటకు సాతాను ఈ సాధనమును ఎలా ఉపయోగించుకొనినాడో మనమర్థము చేసికొనవచ్చును. ధనము కొరకు ప్రభువును తిరస్కరించిన వారిలో మొదటివాడు యూదా యిస్కరియోతు (అపొ. కార్య. 1:18, 19). సీమోను తన గారడీ విద్యను అభివృద్ధి పరచుకొనుటకు ప్రయత్నించి పేతురు ద్వారా పట్టబడినాడు (అపొ. కార్య. 8:18-23). అకయ ప్రాంతపు సంఘములను సంధించుటలో సాతాను చాలా కుయుక్తిగా ఉన్నాడు. వాడు తన దాడులను అబద్ధ బోధకుల ద్వారా ప్రారంభించినాడు (2 కొరింథీ. 11:11-15). కొరింథులోని సంఘసభ్యులలో కొందరు గుర్తింపు కలిగిన బోధకులు, ఉపదేశకుల చుట్టు తిరుగుట ప్రారంభించినప్పుడు, సాతాను యేసు అపొస్తలుడైన పౌలును అగౌరవపరచుట ప్రారంభించు అవకాశము పొందినాడు (1 కొరింథీ. 1:10-12). కొంతమంది సంఘసభ్యులపై ఇతరులు "పరిశుద్ధుడు" అను స్థానమును పొందుటకు ఇది కారణమైనది (2 కొరింథీ. 11:18-21). నేడు కూడ సాతానుడు అవే పద్ధతులను, సాధనములను ఉపయోగించుట ద్వారా క్రైస్తవ్యము అను ధ్వజము క్రింద ఏమి జరుగుచున్నదో దానిని అధిక శాతము నియంత్రిస్తున్నాడు.

**2: 4-10** ఒక వేళ మొదటి శతాబ్దములో కూడ "ఒక సారి రక్షింపబడితే ఎప్పటికీ రక్షింపబడినట్లే" అను బోధ ఎవరో ఒకరు బోధిస్తూ ఉండి ఉండవచ్చును. ఇలాంటి ఏర్పాటును దేవుడు ఎప్పుడూ ఇవ్వజూపలేదు. దానికి వ్యతిరేకమైన విషయముల చరిత్రను పేతురు చెప్పియున్నాడు. పేతురు పాతాళలోకమందలి కటిక చీకటిగల బిలములోనికి త్రోయబడిన దూతలను గూర్చి; నోవహు బోధకు స్పందించని భక్తి హీనులైన ప్రజలను గూర్చి చెప్పియున్నాడు. ఆ ప్రజల ఆత్మలన్నియు దేవుని యొద్ద నుండి వచ్చినవి. దేవుడు వారిని ప్రేమించినాడు అయితే వారు, "తెగువగలవారును స్వేచ్ఛా పరులునై మహాత్ములను దూషింప వెరువకయున్నారు." క్రైస్తవులు, ఈ ప్రజలు ప్రక్క ప్రక్కనే జీవిస్తారు, అయితే "శ్రమల నుండి భక్తిపరులను రక్షించుట ప్రభువునకు తెలియును మరియు తీర్పు దినము కొరకు ఆయన భక్తిహీనులను భద్రపరచును." హెబ్రీ గ్రంథకర్త వలెనె పేతురు కూడ అదే సందేశమును ఇచ్చియున్నాడు: "అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందుము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదుము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు" హెబ్రీ 12:28, 29.

**2: 11-16.** ఈ వాక్యభాగములో వివరించబడిన దుష్టులు క్రైస్తవులతో సహవాసమును కోరుకొంటున్నారు. వాస్తవానికి వారు నాయకత్వస్థానమును పొందకోరు కొంటున్నారు. అయినప్పటికి, వారు "శరీర సంబంధ దురాశలకు" 2 పేతురు 2:18 ముందు ఏర్పాట్లు చేసికొనియున్నారు. వారి సహజ అవసరతల తృప్తి కొరకు వారికి జీవ నియమములపై విశ్వాసము లేదు. సంతోషమనగా వారి ఉద్దేశము విందు. "క్రైస్తవ సహోదరత్వము (సహవాసము)" అని చెప్పబడిన దానిలో వారు సభ్యులు. కాబట్టి వారు తయారు చేసిన సంఘములు, దేవుని కొరకు యేసు నిర్మించిన సంఘమువలె కాక మతపరమైన గుర్తింపుతో ఉన్నా సాంఘిక క్లబ్ (సంస్థ).

**2:17-22.** "తామే భ్రష్టత్వమునకు దాసులైయుండియు, అట్టివారికి స్వాతం త్ర్యము ఇత్తుమని చెప్పుదురు. ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా" 2 పేతురు 2:19. ఇలాంటి వ్యక్తులు యూదా సంబోధించిన సంఘము యొక్క సహవాసములోనికి ఇంతకు ముందే అంగీకరింపబడియున్నారు (యూదా12). ఈ వ్యక్తులను గుర్తించి, వారు మారుమనస్సు పొందునట్లు వారికి సహాయము చేయుట కొరకు యూదా "ప్రియులు" ఎదుగవలసియున్నది. పాపము చేయువారు మార్పు చెందకపోయినట్లయితే, వారి ప్రభావమునుండి సంఘము తమ్మును తాము వేరు పరచుకొనవలెను (యూదా 20-23).

పేతురు చెప్పు కొంతమంది ప్రజలు ఇంతకు ముందే సంఘసభ్యులై, మరల పాపమునకు తిరిగిన వారైనట్లు కనిపిస్తుంది; అయినప్పటికి వారు ఇంకా విశ్వాసులైన సభ్యులతో సహవాసము కొనసాగింపకోరుకొంటున్నట్లు కనిపిస్తుంది. వారు మారు మనస్సు పొందలేరని అతడు చెప్పలేదు

గాని, రెండవ సారి అది వారికి చాలా కష్టమవుతుందని సూచిస్తున్నాడు. మొదటి సారి వారి నూతనజన్మ సందర్భములో మారుమనస్సు పొందియున్నారు. కొందరు మార్పు చెందకుండానే గతించిపోయి ఉండవచ్చును (హెబ్రీ. 6:4-6). ఏశావువలె వారు నాశనమవ్వాలని దేవుడు కోరుకొనుట లేదు, వారు మారుమనస్సు పొందవలెను లేనియెడల నశించెదరు (లూకా 13:5). ఏశావు మారు మనస్సు పొందలేదు (హెబ్రీ 12:17).

**2 పేతురు 3:1, 2.** "ఈ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను.... విషయమును మీకు జ్ఞాపకము చేసి నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను."

**3: 3-6.** "అంత్యదినములలో అపహాసకులు అపహాసించుచువచ్చి, తమ స్వకీయ దురాశల చొప్పున నడుచుకొనుచు." మరల ఈ అపహాసకులు, వారి సహజ అవసరతల తృప్తిని పొందుటకు దేనియందు లేక ఎక్కడ వారి విశ్వాసమును ఉంచుకొనవలెనో ఇంకా నిర్ణయించుకొనిన ప్రజలు కారు. ప్రజలందరు వారి యౌవనములో దేవుడు వారికిచ్చిన సహజ అవసరతలైన, స్నేహము, సాధన, మహిమ, భౌతిక మరియు మానసిక భద్రత కొరకు వారు నమ్మినవి తృప్తినిస్తాయని అను కొంటారు. తరువాత వారు వారి లైంగిక అవసరత కొరకు తృప్తిని వెదుకుతారు. ప్రతి వారికి ఏదో ఒకదానియందు విశ్వాసముంటుంది; అయినప్పటికి, వారిలో ఈ అవసరతలు సృష్టించిన దేవుని గూర్చిన సత్యమును ఎడతెగక అణచివేస్తునప్పుడు, వారి "ఆత్మల" విషయమైన సంగతులు భయంకరమైన తప్పు అవటం ప్రారంభమవుతుంది. దయచేసి రోమా 1:18-32 చదవండి. ప్రజలు యేసును "మార్గము, సత్యము, జీవముగా" అంగీకరించనప్పుడు,వారు ఇతర మార్గాన్ని ఎన్ను కొంటారు (యోహాను 14:6). దేవుడు మనను ఎలా సృజించినాడు అను దానిని గూర్చి ఇది మానవ జ్ఞానము. అది పనిచేయదని ప్రపంచములోని కోట్లాది మంది నిరూపించినప్పటికి, వారింకా ప్రయత్నిస్తున్నారు, ప్రయత్నిస్తున్నారు. చివరకు పౌలు జాబితా ప్రకారము వారు "మత్సరము, నరహత్య, కలహము, కపటము వైరమానువాటితో నిండినవారై, కొండెగాండ్రును, అపవాదకులును" అవుతారు, కొందరు దేవద్వేషులు అవుతారు.

ఇలాంటి ప్రజలను గూర్చే పేతురు ప్రవచించినాడు. వారిలో కొందరు దేవుని అసహ్యించు కొనుటయే కాక, తమ పిల్లలు దేవుని ప్రేమిస్తున్నందుకు వారిని కూడ అసహ్యించుకొంటారు. పైన చెప్పిన దాని గురించే పేతురు సంఘము ఆ దాడులను ఎదుర్కొనుటకు సిద్ధముగా ఉండ వలెనని హెచ్చెరిస్తున్నాడు. ఈ పాఠము యొక్క వాక్య భాగము, క్రైస్తవులుగా, వారి వద్ద సవాలును ఎదుర్కొని పడిపోవుట నుండి ఎలా కాపాడుకోవాలనుటను గూర్చినది.

**3:7-10.** ఈ విశ్వాసము నుండి తన నిత్య రాజ్యమునకు పిల్లలను చేర్చు ఆయన ప్రణాళిక యొక్క తెరను దేవుడెలా మూసివేస్తాడో అను దానిని గూర్చి పేతురు ఈ ప్రవచన రూపకమైన వాక్యమును చెప్పినాడు. "ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించిపోవును, పంచ భూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమైపోవును భూమియు దాని మీదనున్న కృత్యములు కాలిపోవును."

**3:11-13.** "అయినను మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము. వాటియందు నీతి నివసించును." నీతిమంతుల నివాసమును మనము ఆనందించాలని ఎదురుచూస్తున్నట్లయితే, మనము "పరిశుద్ధమైన భక్తిగల జీవితములు జీవించవలెను." పరిశుద్ధులు నీతి ప్రవర్తన కలిగి ఉంటారు (రోమా 6:22).

**3: 14-16.** సంక్షేప వర్ణన

**3: 17, 18.** ముగింపు

**2 వ్యాఖ్యానములతో మాట నిర్వచనము:** స్ట్రాంగ్స్ గ్రీకు మరియు డబ్ల్యూ. ఇ. వైన్స్ ఎక్స్పొజిటరి డిక్షనరీస్ నుండి (Strong's Greek and W. E. Vine's Expository Dictionary).

**2 పేతురు 1:1-4: "తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞాన మూలముగా ఆయన దైవశక్తి," దేవుని శక్తి** (theios, devine power) **మరియు జ్ఞానము** (epignosis, గుర్తింపు; కాబట్టి, పూర్తి వివేచన, సమ్మతించుట) మహిమను బట్టియు (doxa, dokeo నుండి కనపడు, ప్రాథమికముగా ఒక ఉద్దేశమును గుర్తి స్తుంది, అంచనా వేస్తుంది మరియు కాబట్టి, మంచి ఉద్దేశము నుండి వచ్చు ఘనత ఫలిత మవుతుంది). గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచినవాని (గుణము, arete- సహజమైన శ్రేష్టత; నీతి విషయమైన మంచితనము ఇది 1 పేతురు 2:9లో (దేవుని) స్తుతించుటగా తర్జుమా చేయబడినది).

**దైవత్వమునందలి మన విశ్వాసము క్రైస్తవులకు జీవమునిస్తుంది** (Zoe, ఒక సూత్రముగా జీవము, కచ్చితమైన అర్థములో జీవము. దేవుడు కలిగి ఉన్నటువంటి జీవము. అభ్యాసపూర్వక-అన్వయింపుకొరకు యోహాను 10: 10, 11 చూడుము). యేసు తన ప్రాణమును పెట్టెను, psuche (శరీరమునందలి వ్యక్తిగత జీవము) జీవము కలుగునట్లు zoe) **భక్తి ద్వారా ఒక పరిసరము భాగ్యవంతమైనది** (eusebeia, eu, అనగా, మంచి, - sebeia, అనగా భక్తి కలిగియుండుట; కాబట్టి, దేవుని సంతోషపెట్టు, దేవుని యందలి వైఖరి ద్వారా వర్ణించబడిన దైవభక్తిని వివరించు భక్తి.

**ఈ విధముగా దేవుడు క్రైస్తవుల భాగస్వామ్యమును వాగ్దానము చేసినాడు** (koinonos, పాలి వాడు, తోటివాడు, భాగస్తుడు) **దైవ** (theios, దేవుని స్వభావము) **స్వభావములో** (phusis,

phuo నుండి, కనుట, ఉత్పత్తి చేయుట, స్వభావమును గుర్తించుట; అనగా సహజ శక్తి లేక ఒక వ్యక్తి లేక వస్తువు యొక్క నిర్మాణము. ఎఫెసీ. 2:3లో శరీరాశలను చూడుము. 2 పేతురు 1:4లో సూచన ఒక దైవిక వ్యక్తికి సంబంధిం చినది). **మన ఆత్మలు దేవుని దగ్గర నుండి రావటం వలన మనము ఆయన పోలికతో సృజింపబడినాము.**

**అభివృద్ధి చెందు క్రమములో మనము నాశనమును తప్పించుకొంటాము** (phthora, తక్కువైన దారిద్రపు స్థితికి, నాశనమునకు తీసికొని వచ్చుట) **ప్రస్తుత లోకమునందలి దురాశల వలన** (epithumia, దేనినైనా బలముగా కోరుకొనుట. ఫిలిప్పీ. 1:23లో అది మంచి అర్థములో వాడబడినది, అక్కడది "ఆశ" గా తర్జుమా చేయబడినది. 2 పేతురు 1:4లో వలె అధిక శాతము epithumia చెడు అర్థములో వాడబడినది).

**2 పేతురు 1:5-7: దాని ద్వారా మనము ప్రతి ప్రయత్నము చేయుటకు అది దైవ క్రమము** (spooday, వేగము, అనగా త్వరగా, ఆతురత మరియు అక్కఱతో) **లోకము నందలి భ్రష్టత్వమును తప్పించుకొని దేవస్వభావములో పాలివారగుట:**

**విశ్వాసమునందు సద్గుణమును** (pistos, దృఢముగా సమ్మతింపజేయు, వినుటపై ఆధారపడి ఒప్పించుట. రోమా 10:17; హెబ్రీ. 11:1 చూడుము).

**భక్తి** (aretay పై దానిని చూడుము).

**జ్ఞానము** (gnosis, తెలిసికొను క్రియ, ఎఱుగు, అర్థము చేసికొను).

**ఆశానిగ్రహము** (enkrateia, kratos నుండి - అనగా బలము. ఆశానిగ్రహము వలె భాషాంతరమును ఎన్నుకొనుట ఇప్పుడు ఆశానిగ్రహమని ఒక రూపమునకు పరిమితమైనది. అపో. కార్య. 24:25లో ఆ మాట నీతిని అనుసరిస్తుంది, అది దేవుని మాటలను సూచిస్తుంది, ఆశానిగ్రహముతో ఉండుట మానవ బాధ్యత అందుకు; 2 పేతురు 6:1లో అది"జ్ఞానము"ను అనుసరిస్తుంది, నేర్చుకొన్న దానిని అభ్యాసములో పెట్టవలెనని సూచిస్తుంది).

**సహనము** (hupomone, క్రింద నివసించు (hupo-క్రింద-meno-నివసించు) ఇది దాదాపు ఎప్పుడూ సహనముగా తర్జుమా చేయబడినది. శోధననందు మాత్రమే సహనము పెరుగుతుంది, యాకోబు 1:3, కర్మార్థకము అవవచ్చును, అనగా = ఓర్పు లేని).

**భక్తి** (eusebia, పై అర్థమును చూడుము).

**సహోదర ప్రేమ** (philedelphia రెండు మాటల కలయిక, phileo ప్రేమించుట -adelp hotes, ప్రాథమికముగా సహోదర సంబంధము, ఆ విధముగా, ఈ సంబంధము ద్వారా కలిగియున్న ప్రజలు, సహోదరత్వము-సహోదరప్రేమ).

**ప్రేమ** (agape, పురికొల్పు క్రియ ద్వారా తెలియబడు ప్రేమ మాత్రమే. రోమా 5:9-11; 1 కొరింథీ. 13:1-13 లో ఉదాహరణను చూడండి. ప్రేమ దేవుని యొద్దనుండి వస్తుంది. దేవుడు ప్రేమాస్వరూపి. 1 యోహాను 4: 8, 16 చూడుము).

## పాఠము

పైన చెప్పిన దైవిక క్రమము మతాచార అర్థము కలిగి ఉన్నది. ఈ క్రమముల యందు విస్తరించుట, మనం యేసు బోధలను అధ్యయనం చేయుట ద్వారా పొందిన జ్ఞానమునందు (epignosis, పైన చూడండి) క్రైస్తవులు సోమరులైనను (argos, సోమరి, ఉపయోగంలేని, పనిలేని, నెమ్మదైన) నిష్ఫలులైనను (akarpos నిష్ఫలులు, గొడ్డుబోయిన) కాకుండ చేస్తుంది. యేసు శిష్యుడు, మన సమయము ఉపయో గించుటలో సామర్థ్యము కలిగి క్రీస్తు శరీరమునందలి మన సంబంధములో సార్థకమైన వారిగా ఉండాలి. తమ మనస్సులు, హృదయములు, మన స్సాక్షులు మరియు శరీర ములను ఈ క్రమములయందు చేర్చుటకు ఎన్నుకొనని క్రైస్తవులు భక్తి కలిగిన జీవి తమును ఆనందించలేరు. వారి ఆత్మలు రూపింపబడిన దైవ స్వభావములోనికి వారి ఆత్మలను అభివృద్ధి పరచుకొను వారి అవకాశము తప్పిపోతుంది. 2 పేతురు; 2:20- 22లో పేతురు చూపిన వికార స్థితిలోనికి ఇది వారిని నడిపించవచ్చును.

దేవుడు తన **మహిమను** బట్టియు, **గుణాతిశయమును** బట్టియు యేసుక్రీస్తు ద్వారా పిలిచిన తన పిలుపునందు, క్రైస్తవుల కొరకు దేవుడు వాగ్దానము చేసి, స్థాపించిన గురిలోనికి ప్రవేశించి, వర్ధిల్లి ఎన్నుకొను వారు, దేవస్వభావమును అభివృద్ధిపరచు కొంటారు. వారు ఆయన నిత్య రాజ్య ములో సమృద్ధియైన ప్రవేశమును పొందుతారు. యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మన చివరి ఆహ్వా నమువస్తుంది (apokalupsis, దేవుని ఆత్మీయ రాజ్యమును, క్రైస్తవుల స్వాస్థ్యమును ముసుగు తీయబడుట). 1 పేతురు 1: 7, 13 చూడండి.

ఈ పాఠమునందలి ఈ వాక్యభాగమునందు పేతురు ఉంచిన శక్తివంతమైన సవాలు, అసలైన గ్రహీతలు వారి స్థిర మనస్సు నుండి పడిపోకుండ వారికి సహాయము చేయుటకు ఉద్దేశింపబడినది (1 పేతురు 3:17). నేడు ప్రతి క్రైస్తవునికి ఇది సవాలుగా నిలుస్తుంది. మన ఆత్మలన్ని దేవుని యొద్దనుండి వచ్చినవి. కాలము గుండా మన ప్రయాణము ముగించిన తరువాత మరియు ఆదాము మాదిరి మన శరీరములు అనగా మన గుడారములు విడిచిన తరువాత మన ప్రస్తుత "ఆత్మ"వలె మనం దేవునియొద్దకు తిరిగి వెళతాము. దేవస్వభావమును అభివృద్ధిపరచుకొనిన ఈ క్రైస్తవులు, మన ఆత్మలకు తండ్రియైన దేవునితో నిత్య గృహమందు సమృద్ధియైన ప్రవేశమును పొందుతాము (హెబ్రీ 12:9). అయినప్పటికి, మనము పునరుత్థానములో కనిపించాలి, అయితే యేసు మనలను గుర్తించకపోయినట్లయితే, మనము సమస్యలో పడతాము. మనము దేవ

స్వభావములో లేనట్లయితే, ఆయన మనలను "గుర్తించడు," తత్ఫలి తముగా, దేవుని పిల్లలముగా, దేవుని రాజ్యమునందు, మనకు హక్కు కలిగిన స్థలములోనికి మనము అనుమతింపబడము (మత్తయి 7:21-23; లూకా 16: 11, 12). ఆహా! ఏమి బహుమానాన్ని కోల్పోబోతున్నాము?

దేవుడు ప్రపంచమును, మానవాళిని ఎందుకు సృజించినాడు అనుదానికి ఈ పాఠము నందలి వాక్యభాగము చాలా తిన్ననైనటువంటి సంక్షేపము. దీనిని మనం దాని అసలు సందర్భములో చదువవలసి ఉన్నది మరియు మాటల అర్థమును మనము అర్థము చేసికొన్నామని రూఢిపరచు కోవాలి. ఈ అధ్యయనం కొరకు ఈ పని చేయబడినది. దీనిని అనుసరించి, పేతురు చేసిన అన్ని అర్థవంతమైన విషయములను గూర్చి చాలా అనుభవపూర్వకముగా ఉండాలి. అవన్ని మన ఆత్మల రక్షణ కొరకు చాలా అర్థవంతమైనవి. మనము మన "రక్షణ విషయములో ఎదగవలెను" 1 పేతురు 2:3. యేసు చేత బోధింపబడి, అపొస్తులుల ద్వారా తిరిగి చెప్పబడిన రాజ్య సువార్త ద్వారా ఆయన పిల్లలుగా ఉండుటకు పిలువబడిన దేవుని పిలుపునందలి విశ్వాసముతో అభివృద్ధి క్రమము ప్రారంభమవుతుంది (లూకా 4:43; అపొ. కార్య. 19:8; 20:25). మనము మన విశ్వాసము నకు దేవుని మహిమ, గుణాతిశయములను జతచేసి కొంటాము. తిరిగి జన్మించు క్రమమునందలి మన మారుమనస్సునందు దేవుని మహిమ గుణాతిశయములను మనము మన గురిగా అంగీ కరిస్తాము. సూత్ర ప్రాయమైన బైబిలు అధ్యయనం ద్వారా మనము జ్ఞానమునందు వర్థిల్లు తుండగా దేవుని వాక్యము నిరంతరము మన విశ్వాసమును పరిపూర్ణము చేస్తుంది. మన ఆత్మలు దేవుని దగ్గర నుండి వచ్చినవి మరియు ఇప్పుడు "మనము" మనముగా కనపడుతున్నాము. క్రైస్తవులు, మన ప్రాచీన స్వభావమును విడిచిపెట్టి, నవీన స్వభావమును ధరించుకొను నిరంతర క్రమమునందున్నారు (ఎఫెసీ. 4: 22-24). అయినప్పటికి, దీనికి ఆత్మ నిగ్రహము అవసరమై ఉన్నది.

1 పేతురు 2: 13-3:9లో లోబడుటను గూర్చి పేతురు పెద్ద సంభాషణనుమన ముందుంచి నాడు. "ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి," తో ప్రారంభించినాడు. మనం మన ఆత్మల ఆధీనములో ఉన్నామని మనకెలా తెలుస్తుంది? యాకోబు మన ఆత్మీయ అద్దమును ఉపయో గించవలెనని సలహా ఇచ్చినాడు (1 యాకోబు 1: 22-25). మన విశ్వాసము క్రియలను ఉత్పత్తి చేయాలి (యాకోబు 2:20). ఈ క్రియలు దేవుని నీతి ప్రవర్తనతో వరుసలో ఉండాలి (రోమా 1:16, 17). మనఆత్మ చిత్తము దేవుని చిత్తమునకు అంకితమైనదో లేదో తెలిసికొనుటకు, దేవుని నీతి క్రైస్తవుల కొలబద్ద (మత్తయి 6:10). దేవుని స్వభావమును గూర్చి దేవుని వాక్యము నుండి మనమే మెరుగు దుమో దానియందు మన విశ్వాసమున్నది. యోగ్యమైన విశ్వాసముపై ఆధారపడి దేవ స్వభావము మనలో అభివృద్ధి చెందుతుంది. మన దేవస్వభావము మన క్రియల యందు దేవుని నీతిని ఉత్పత్తి చేస్తుంది. దీనంతటిలో మనము ఓర్పు కలిగి ఉండవలెను. మన "ఆత్మల" స్థితి యొక్క మన అద్దము మన సాధారణ అలవాట్లు. క్రైస్తవుల విశ్వాస స్థాయిని కొలుచుటకు, యాకోబు అద్దము ఉపమానమునుఉపయో గించినాడు. క్రైస్తవులు మన విశ్వాసమునకు విధేయులు (రోమా 1:1-7). మన విధేయత ద్వారా మన ప్రవర్తన ఉత్పత్తి చేసినది, క్రైస్తవుల ఆత్మీయ అద్దము.

ఓర్పు అనేది మనము కలిగిఉండాలని నిర్ణయించుకొనేది కాదు, అది సంభవిం చేది. అన్ని అభివృద్ధి క్రమములవలనే దీనికి అభ్యాసము కావలెను. దేవస్వభావము యొక్క ఓర్పు, మన వ్యక్తిగత విజయవంతమైన విశ్వాస పరీక్ష ద్వారా మాత్రమేక్రైస్తవ స్వభావములో భాగమవుతుంది (యాకోబు 1: 2-4). మన వాక్యమునందలి పేతురు అభివృద్ధి ప్రణాళిక, మతాచార అర్థమును కలిగి ఉన్నది. అది, "ఇవి మీకు కలిగి విస్తరించినయెడల" 2 పేతురు 1:8 అని పేతురు చెప్పి నట్లుగా ఉన్నది. అది విశ్వాస ముతో ప్రారంభమయి ప్రేమ (agape)తో ముగుస్తుంది. మనము "ఆదామునందలి" శరీరములను విడిచిపెట్టు వరకు, అనగా, మన ఆత్మలు మన శరీరములనుండి విడిపోవువరకు క్రైస్తవులు ఈ శీల నియమముల ద్వారా మరల మరల పనిజేస్తారు. ఓర్పు యొక్క మొదటి పని భక్తి. దేవుడు మనలను "తన మహిమ గుణాతిశయముల" ద్వారా పిలిచిన తరువాత; ఆయన "క్రీస్తు యేసునందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండబెట్టెను" (ఎఫెసీ. 2:7). దేవుని సన్నిధినందున్నామన్న చైతన్యముతో క్రైస్తవులు జీవిస్తారు; కాబట్టి, ఆయన కేది ఇష్టమో మనము దానిని చేస్తాము.

మనము అక్షయ బీజము ద్వారా "బయటకు పిలువబడిన" ఇతర సహోదర, సహోదరీలతో అంతర్గత సంబంధమునందు, తిరిగి జన్మించామని మనమర్థంచేసి కొనవలెను. పరలోకమందు, భూమిమీద అన్ని పరిస్థితులలో మనము సంబంధము కలిగి ఉండునట్లు, పేతురు జాబితాలో పైన చెప్పిన వైఖరులు మన వ్యక్తిగత వైఖరులు. క్రీస్తు శరీరముగా పనిచేయు ప్రత్యేక సాంఘిక క్రమము కొరకు సహోదర ప్రేమ విశేష మైనది (1 పేతురు 4: 7-11). ఇది నిత్య సహవాసము; కాబట్టి క్రైస్తవులు మన "ఆత్మల" యొక్క వైఖరిగా సహోదర ప్రేమను అభ్యసిస్తారు మరియు సహోదర ప్రేమను అభివృద్ధి పరుస్తారు. దయచేసి 1 పేతురు 3:8, 9 చదవండి.

దేవుని కొరకు యేసు కడుతున్న సంఘము మనము (మత్తయి 16:18). "క్రీస్తు నందు" అన్ని జాతులు, తరగతులు, ఆత్మీయ ఎదుగుదల స్థాయిలు మరియు లింగములు సమాన స్థాయి కలిగిఉండుట వలన, క్రైస్తవులు కొన్నిసార్లు సహోదర ప్రేమ కన్న బలమైన ప్రేమ కలిగి ఉండువారు అని పిలువబడతారు. ఈ ప్రేమ మనము ప్రేమించువారి నుండి స్పందనను కోరదు. యేసు తన స్నేహితుల కొరకు మరియు శత్రువుల కొరకు మరణించినాడు. ఆయన తన ప్రేమను చూపించినాడు. ఈ నాణ్యమైనటువంటి ప్రేమ, లోకములో మానవులు ప్రదర్శించు సాధారణ

ప్రేమ స్థాయిని అధిగమిస్తుంది. దానిని మనము తలిదండ్రులు పిల్లల మధ్య చూస్తాము. ఇది ఎల్లప్పుడూ దేవస్వభావములో కనుగొనబడుతుంది; కాబట్టి, క్రైస్తవులకది ఎంచు కొను అవకాశము కలది కాదు. మనము ప్రేమయై ఉండాలి. ప్రేమయై యుండుటకు మనము మొదట ప్రేమించ వలెను. ఎందుకు? దేవుడు ప్రేమాస్వరూపి (1 యోహాను 2:5). ఈ పుస్తకము యొక్క మూడవ భాగమునందు ఈ నాణ్యతగల దేవస్వభావమును గూర్చి మనము మరి అధికముగా అధ్యయనము చేయుదము. అది అపొస్తలుడైన యోహాను పత్రికల అధ్యయనము.

దేవస్వభావములోనికి ఆత్మీయ ఎదుగుదల మతాచార అర్థమును కలిగి ఉన్నది. పేతురు చెప్పినట్లుగా; "ఇవి మీకు కలిగి విస్తరించిన యెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను, నిష్ఫలులైనను కాకుండ చేయును" 2 పేతురు 1:8. ఇది కచ్చితముగా మన తీర్పు దినమున చర్చించబోవు అంశముగా ఉంటుంది (2 కొరింథీ. 5:10;1 పేతురు 4:17). మనము చేయునది మన "ఆత్మల" స్వభావపు అద్దము అను వాస్తవమును మనము చూచిచూడనట్లు ఉండకూడదు. క్రైస్తవులనందలి దేవస్వభావము ఎప్పుడూ శ్రేష్టమైనది, ఫలవంతమైనది.

మెస్సియ రాక కొరకు బాప్తిస్మమిచ్చు యోహాను మార్గమును సిద్ధపరచినాడు; కాబట్టి, భూమిమీద నున్న ప్రజలకు దేవుని కుమారులగుటకు ఇది చివరి అవకాశము. "మారుమనస్సునకు తగిన ఫలములు ఫలించుడి" అని "ఇప్పుడే గొడ్డలి చెట్ల వేరున ఉంచబడియున్నది గనుక మంచి ఫలము ఫలించని ప్రతి చెట్టును నరకబడి అగ్నిలో వేయబడును" లూకా 3: 8,9 అని అతడు ప్రకటించినాడు. బైబిలు ధ్యానము, సహవాసము మరియు ఆరాధననందు పాలు పొందుట, నశించిన దానిని వెదకి రక్షించు యేసు పరిచర్యలో చేరుటకు క్రైస్తవులను సిద్ధపరచుటకు యోగ్యమైనవి, అయితే ఈ మూడింటిలో ఏదికూడ సువార్త పనిచేసినట్లు కాదు (1 కొరింథీ. 15:58; 1 పేతురు 3:13-15). మత్తయి 28: 18-20లో యేసు ఏమి చెప్పినాడో దానిని మనం జాగ్రత్తగా గమనించి, దానిలోమనము చేరియున్నామని అర్థము చేసికొనవలసిన అవసరం ఉన్నది. "నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" అను మాటను గమనించండి. మనమందరము ఏదో ఒక పాత్రలో యేసు జట్టులో ఉండ వలసిన అవసరం ఉంది. "దేవుని రాజ్య ఫలములు ఫలించు" సంఘమునందు మనము పనిచేయవలెను (మత్తయి 21:43) పాలిభాగస్తుడైన క్రైస్తవుని యందు ప్రేమను అభివృద్ధి పరచు ప్రేమ (అగాపే) అభ్యాసమే సువార్త పని.

"మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును" 2 పేతురు 1:11, రెండవ భాగమునందు తరువాతది, మరియు చివరిది అయిన పాఠములో దీనిని పొందబోవు దేవస్వభావము గల క్రైస్తవులను గూర్చి ధ్యానించుట ఉంటుంది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. క్రైస్తవ జీవితమును గూర్చి, బైబిలు నందు తెలిపిన సూచన యొక్క విస్తృతాంశములను తెలుపుట ద్వారా పేతురు తన మొదటి పత్రిక యొక్క విషయమును తెరచినాడు. "జీవముతో కూడిన నిరీక్షణలోనికి నూతన జన్మ"తో అతడు దానిని తెరచి, తీర్పు దినము తరువాత వారు స్వాస్థ్యముగా పొందబోవు బహుమానపు ఆలోచనల వైపునకు తన గ్రహీతలను కదలించినాడు. 2 పేతురు 1:3-11లో అదే విధమైన దృశ్యమును పేతురు ఎలా ఏర్పాటు చేసినాడు?
2. రెండు ఉపోద్ఘాతపు దృశ్యములలో పదజాలము గాక పెద్ద వ్యత్యాసము ఏమిటి? ఏ భావములో ఆత్మీయ ఎదుగుదల మతాచారా ప్రణాళిక అవుతుంది? ప్రజలు ఉపయోగించు సాధారణ పదముల అర్థములో 2 పేతురు 1: 5-7లో అధిక పదజాలము, ఎదుగుదల యొక్క ఆత్మీయ స్థాయిలను తెలుపుతుంది. కొంత వరకు అసాధారణముగా ఉన్న ఒకటి లేక కొన్నిటి జాబితా వ్రాయుము. లోక రాజ్యమునందలి సమాచారపు వృత్తములలో ఏ మాట వింతగా ఉన్నది? నీవు ఎన్నుకొనిన మాట "దేవస్వభావమును" కలిగిన వర్గములోనికి క్రైస్తవుల "ఆత్మ"ను కదిలిస్తుందా? అలా కానిచో, పేతురు జాబితాలో ఏ ఆత్మీయ ఎదుగుదల ప్రణాళిక లేక ప్రణాళికలు క్రైస్తవులను దేవస్వభావములో కచ్చితముగా ఉత్పత్తి చేస్తుంది?
3. 2 పేతురు 1:5-7లోని ఈ మతాచార ఎదుగుదల ప్రణాళిక ద్వారా వారికి వారు పదే పదే చేయుటను బట్టి క్రైస్తవులు నెరవేర్చు కొన్ని సాధనము లేమిటి? ఏ భావములో ఈ అభివృద్ధి చక్రము క్రైస్తవుల కొరకు భద్రతా వలయమును అందిస్తుంది? అది చివరకు దైవము ద్వారా సాంఘీక అంగీకారమును ఎలా సమకూరుస్తుంది?
4. 2 పేతురు 1:3-11 లో పేతురు పరిచయము చేసిన వేదాంతములు, నైతికతలు, అభ్యాసములు, పత్రికలు వ్రాయుట కొర్కైన అతని ఉద్దేశమునకు సహకరించు టకు ఎలా పని జేస్తాయి? మానవులను సృజించుట కొర్కైన దేవుని ఉద్దేశమునకు ఈ వాక్యభాగము ఎలా సంబంధించి ఉంది?
5. దేవుని ప్రజల సమాజములలో భావోద్రేకపు సహవాసమునకు సహోదర ప్రేమ ఎలా సహకరిస్తుంది? అన్ని రకముల శ్రమయందు సంఘమును కలిపి ఉంచుటకు ప్రేమ (అగాపే) ఎలా పని జేస్తుంది?

6. యేసుక్రీస్తు సువార్తీకరణ పనిలో చేరని సంఘము క్రీస్తు శరీరముగా మరియు వ్యక్తి గతముగా తమ్మును తాము పరీక్షించుకొనవలసియున్నది. 2 పేతురు 1:5-7లోని లక్షణముల జాబితాను చూడండి, తప్పిపోయిన లక్షణమును అభివృద్ధిపరచుకొనుట ప్రయోగాత్మక సువార్తీకరణ ప్రణాళికలో అవసరమవుతుంది.